పారిశుధ్యంపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న కళాకారులు

ఇచ్చోడ(సిరికొండ), జూలై 13 : సిరికొండ మండలం కొండపూర్ గ్రామంలో శనివారం డీపీఆర్వో ఆదిలాబాద్ ఆధ్వర్యంలో కళాకారులు పారిశుధ్యం, విద్య అవశ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాకారులు టీం లీడర్ సీహెచ్ రవీందర్, ఆత్రం గోవిందరావ్, గట్టు వెంకట్, గుంజల రమేశ్, నగేశ్, రాజ లింగు, మురళి, రాజు, నర్సమ్మ, శ్రీలత పాల్గొన్నారు.

వర్షానికి కూలిన గోడ

ఆలయం వెనుక భాగంలో కూలిన గోడ

ఇచ్చోడ, జూలై 13 : సిరిచెల్మ గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మల్లికార్జున స్వామి ఆలయం వెనుక భాగంలో గోడ ఇటీవల కురిసిన వర్షానికి కూలిపోయింది. ఆలయానికి వచ్చే భక్తులు ఆలయం గోడను బాగు చేయాలని కోరుతున్నారు. ఆలయంలోని మరో గోడకు పగుళ్లు ఏర్పడ్డాయని భయాందోళనకు గురవుతున్నారు. ఆలయ కమిటీ వెనుక గోడ నిర్మించి, మరమ్మతులు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

నిధులు మంజూరు

భైంసా, జూలై 13 : ముథోల్ నియోజకవర్గంలోని వివిధ మండలాలల్లో నిర్మాణం జరుగుతున్న, పూర్తయిన మూడు ఆలయాలకు నిధులు మంజూరు చేసినట్లు మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లోకేశ్వరం మండలంలోని మహాదేవ్ దేవాలయానికి రూ.18, 36,442, దేగాం గ్రామంలోని దత్త మందిరంకు రూ. 9,21,444, తరోడా గ్రామంలోని మహాలక్ష్మీ ఆలయంకు రూ. 1,44,114 మంజూరయ్యాయన్నారు. మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు, ఇన్‌చార్జి మంత్రి సీతక్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

PUBLIC NOTICE

All the general public here by informed that **Smt.Kasarapu Radha W/o. Mallesh Goud R/o. H.No.1-54, Kotha Tharlapad Village, R/M Khanapur, Dist. Nirmal** intended to deposit his title deeds of the over the property of the house no.26-10/1 admeasuring 34'X58'=1972 Sq. feet=219.11 Sq.yards =183.19 Sq. meters, in which ground floor house plinth area 250 Sq.feet situated at Khanapur, under limits of municipality Khanapur, Dist.Nirmal, Telangana State which is bounded by East: house of Akula Ramulu no. 26-10, West: GP road after drain, North: 10' wide GP road after drain, South: 10' wide GP road after drain. At Present **Smt.Kasarapu Radha W/o. Mallesh Goud** is intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s.Shriram Finance Ltd., Branch: Khanapur for the purpose of Small & Medium Enterprises loan.

As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a week days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considered. hence this notice.

Sd/- J.KRISHNA MOHAN RAO, Advocate
Shastrinagar, South Nirmal, Dist.
Nirmal Cell: 9959298938

నిర్మల్ అర్బన్ : మొక్కలు నాటుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

భైంసా : మొక్కలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్

మొక్కలు నాటి సంరక్షించాలి

● ఏఎస్పీ అవినాశ్ కుమార్

భైంసా, జూలై 13 : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఏఎస్పీ అవినాశ్ కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని పాత రూరల్ పోలీస్ స్టేషన్‌లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పట్టణ సీఐ రాజారెడ్డి, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

భైంసా: మొక్కలు నాటుతున్న ఏఎస్పీ అవినాశ్ కుమార్

గురుకుల పాఠశాలలో వనమహోత్సవం

నిర్మల్ అర్బన్, జూలై 13 : మామడలోని మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు, అధ్యాపకులు మొక్కలు నాటారు. వన మహోత్సవం ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపకులు సాగర్, మల్లికార్జున్, పుణ్యవతి, లావణ్య, గౌతమి పాల్గొన్నారు.

మొక్కల పంపిణీ

భైంసా, జూలై 13 : పట్టణంలోని నేతాజీనగర్, కిసాన్‌గల్లీ, కుంట ఏరియాల్లో ఇంటింటికీ వెళ్లి మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ సుదర్శన్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అనీస్, వర్క్ ఇన్‌స్పెక్టర్ అన్సర్, మెప్మా టీఎంసీ దత్తాత్రి, సీవోలు, ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా డాక్టర్ ముత్యం రెడ్డి

భైంసా, జూలై 13: భైంసా లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా డాక్టర్ ముత్యం రెడ్డి, కార్యదర్శిగా శివ కుమార్, కోశాధికారిగా శంకర్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారిని భైంసా ఏరియా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ కాశీనాథ్, డాక్టర్ రాజారెడ్డి, సందీప్ కులకర్ణి, బీఆర్ఎస్ నాయకులు విలాస్ గాదేవార్ పూలమాల వేసి శాలువాలతో సన్మానించారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షుడిని సన్మానిస్తున్న నాయకులు

రిమ్స్ వైద్యుని ప్రతిభ

ఎదులాపురం, జూలై 13 : రిమ్స్ వైద్యుడు వోరుగంటి అరుణ్‌కుమార్ జాతీయ స్థాయిలో నిర్వహించిన మెడికల్ ఎక్స్‌లెన్సీ విభాగంలో 2024 అవార్డు సాధించినట్లు రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్ తెలిపారు. ఈ విభాగంలో దేశ వ్యాప్తంగా 126 నామినేషన్లు రాగా నిర్వాహకులు రిమ్స్ పాథాలజీ విభాగంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ అయిన అరుణ్‌కుమార్‌ను ప్రతిభ ఆధారంగా ఎంపిక చేశారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా రాజస్థాన్ రాష్ట్రం జైపూర్ హిల్టన్‌లో జరిగిన వేడుకల్లో రాజస్థాన్ విద్యాశాఖ మంత్రి, అధికారులు అరుణ్‌కుమార్‌కు అవార్డును అందజేశారు. ప్రతిభ కనపర్చిన వైద్యుడిని రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్, వైద్యులు తిప్పస్వామి, శ్యాంలు అభినందించారు.



రిమ్స్ పీజీ గ్రాడ్యుయేట్‌ను అభినందిస్తున్న డైరెక్టర్ రాథోడ్ జైసింగ్

317 జీవో బాధితులకు న్యాయం చేయండి

నిర్మల్ అర్బన్, జూలై 13: ఉపాధ్యాయుల, ఉద్యోగుల చీకటి జీవో అయిన జీవో నంబర్ 317 బాధితులకు తక్షణ న్యాయం చేయాలని టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డికి పీఆర్టీయూ సంఘ నేతలు, 317 జీవో బాధితులు శనివారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 317 జీవోను ప్రక్షాళన చేసి స్థానికత ఆధారంగా వారిని వారి జిల్లాలకు పంపాలని అన్నారు. ఈ జీవో కారణంగా ఎంతో మంది ఒత్తిడికి గురవుతున్నామని, ఇప్పటికే 30 మంది ఒత్తిడికి గురై అకాల మరణం పొందారని అన్నారు. ఇక్కడ వై సాయన్న, 317 జీవో బాధితులు ఉన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పీఆర్టీయూతోనే పరిష్కారం

నిర్మల్ అర్బన్, జూలై 13 :ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యలు పీఆర్టీయూతోనే పరిష్కారమవుతాయని పీఆర్టీయూ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు, టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం నిర్మల్‌లోని రిటైర్డు సంఘ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బదిలీలు, ఉద్యోగోన్నతుల తర్వాత ఏర్పడిన ఖాళీలను త్వరలోనే భర్తీ చేస్తామని, బదిలీలలో జరిగిన పొరపాట్లను పరిష్కరిస్తామన్నారు. డీఎస్సీ-2003 ఉపాధ్యాయులకు పాత పింఛన్ కల్పించడం కోసం సర్వీస్ రూల్స్ సాధనకు కృషి చేస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏ మంజూరుకు, జీవో 317 బాధితులకు న్యాయం చేయడానికి ముందుంటామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వతి సత్యనారాయణ, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న హర్షవర్ధన్ రెడ్డి

20న సిడాం శంభు వర్ధంతి

ఇచ్చోడ: పోస్టర్ విడుదల చేస్తున్న ఆదివాసీ నాయకులు

ఇచ్చోడ, జూలై 13: ఏజెన్సీలోని ఆదివాసీ గిరిజనుల హక్కుల కోసం పోరాడిన తొలి తరం ఉద్యమకారుడు, తుడుందెబ్బ వ్యవస్థాపకుడు సిడాం శంభు అని మాజీ సర్పంచ్ అనిల్ అన్నారు. శనివారం సిరికొండలో ఆదివాసీ నాయకులతో కలిసి ఈ నెల 20న నిర్వహించనున్న సిడాం శంభు వర్ధంతి పోస్టర్ విడుదల చేశారు. ఉట్నూర్ మండలం మత్తడిగూడలో నిర్వహించే కార్యక్రమానికి మండల ప్రజలు, నాయకులు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి, జూలై 13: ఉట్నూర్‌లోని మత్తడిగూడలో ఈ నెల 20వ తేదీన నిర్వహించే సిడాం శంభు వర్ధంతి సభను విజయవంతం చేయాలని ఆదివాసీ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శనివారం ముత్నూర్ గ్రామంలో వర్ధంతి సభకు చెందిన కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో తుడుందెబ్బ ఉట్నూర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు కోట్నాక్ బారిక్‌రావ్, ఆదివాసీ సంఘాల నాయకులు ఆర్కా ఖమ్ము, మెస్రం నాగ్‌నాథ్, లక్ష్మణ్, గేడం బాలాజీ, పెందూర్ అనిల్, తొడసం సాగర్, పృథ్వీరాజ్, శేఖర్ పాల్గొన్నారు

విద్యుత్ సమస్యలు రాకుండా చర్యలు తీసకోవాలి

విద్యుత్ మరమ్మతు పనులు పరిశీలిస్తున్న డీఈ సుభాష్

ఇంద్రవెల్లి, జూలై 13: విద్యుత్ వినియోగదారులకు సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని డీఈ సుభాష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో చేపడుతున్న విద్యుత్ మరమ్మతుల పనులను ఆయన పరిశీలించారు. ప్రధాన రోడ్డుపై వేలాడుతున్న విద్యుత్ మీటర్ల వైర్లను తొలగించి నిటారుగా బిగించారు. తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే పనులు చేశారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద లూజ్‌గా ఉన్న కనెక్షన్లను సరి చేశారు. కార్యక్రమంలో ఏఈ రాథోడ్ రోహిదాస్, సిబ్బంది దర్గారాజ్, మానిక్‌రావ్ పాల్గొన్నారు

గుంతలు పూడ్చివేత

గుంత వద్ద సిమెంట్ వేయిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజానీ

ఎదులాపురం, జూలై 13 : ఆదిలాబాద్‌లోని వినాయక్‌చౌక్ మూలమలుపు వద్ద ఏర్పడిన గుంతను మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజానీ శనివారం పూడ్చి వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల్లో ప్రధాన రహదారిలో గుంతలు ఉంటే మున్సిపల్ అధికారులు, నేరుగా తనను సంప్రదించాలన్నారు. మున్సిపల్ సిబ్బందితో వాటిని మరమ్మతులు చేయిస్తామన్నారు. ఆయన వెంట నాయకులు శౌకత్‌అలీ, షాకీల్ ఉన్నారు.

మాజీ ఎంపీపీ సేవలు అభినందనీయం

ఎంపీపీని సన్మానిస్తున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ శోభారాణి

సోన్, జూలై 13: సోన్ మండల మాజీ ఎంపీపీ బర్ల మానస హరీశ్ రెడ్డి సేవలు అభినందనీయమని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ శోభారాణి, నిర్మల్ మండల మాజీ ఎంపీపీ సత్యనారాయణగౌడ్ అన్నారు. శనివారం నిర్మల్‌లోని ఇందిరానగర్‌లోని తన నివాసంలో మాజీ ఎంపీపీ బర్ల మానస హరీశ్‌రెడ్డి దంపతులను శాలువాతో సన్మానించి అభినందించారు. గడిచిన ఐదేళ్లలో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో లక్ష్మణచాంద మాజీ ఎంపీపీ గంగన్న, నాయకులు అశోక్, నరేశ్, నర్సయ్య, రమేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉచిత వృత్తివిద్య శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

మాట్లాడుతూన్న ప్రతినిధి కృష్ణవిహారి

ఎదులాపురం, జూలై 13 : నిరుద్యోగ యువతకు రామనంద తీర్థ సంస్థ ద్వారా కల్పించే ఉచిత వృత్తి విద్య శిక్షణను సద్వినియోగం చేసుకుని స్వయం కృషితో ఎదగాలని ఆ సంస్థ హైదరాబాద్ ప్రతినిధి కృష్ణ విహారి అన్నారు. శనివారం ఆదిలాబాద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంస్థ ఆధ్వర్యంలో పలు వృత్తివిద్య కోర్సులలో ఉచిత శిక్షణ ఇవ్వడంతో పాటు వసతి సౌకర్యం సైతం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో రామనంద తీర్థ సంస్థ సభ్యులు ప్రసన్‌రెడ్డి, దశరథ్, వినోద్, శివన్న, రాజు, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాప్‌లను ప్రభుత్వాలు నిషేధించాలి

మాట్లాడుతున్న వెంకటేశ్

నిర్మల్ అర్బన్, జూలై 13: యువతను మాయలో పడేస్తున్న యాప్‌లను ప్రభుత్వాలు నిషేధించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్ అన్నారు. శనివారం నిర్మల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యువత మద్యానికి, డ్రగ్స్‌కు అలవాటు పడి అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. సోషల్ మీడియాలో చెడు రీల్స్ చేయవద్దని మతిన్ మాఫియా పేరుతో ఆగడాలు సృష్టిస్తున్న వారిపై విచారణ జరిపించి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. కళాశాలలో, పాఠశాలలో సోషల్ మీడియాపై క్లాసులు బోధించాలన్నారు. కార్యక్రమంలో రాజ్, మారుతి, రాజేశ్, నవీన్ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

పెంబి, జూలై 13: మండల కేంద్రంలోని ఎస్‌బీఐ సమీపంలో ఎస్ఐ శంకర్ నఖా బంది కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం రోడ్డుపై వెళ్లిన ప్రతి వాహనాన్ని తనిఖీ చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

త్వరలో ఉపాధ్యాయ సర్వీస్ రూల్స్ సాధిస్తాం

నిర్మల్ చైన్‌గేట్, జూలై 13: రెండు నెలల్లో ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్ రూల్స్ సాధిస్తామని పీఆర్టీయూటీఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి నరేంద్రబాబు, బి.వి.రమణారావు అన్నారు. నిర్మల్‌లోని పీఆర్టీయూ భవన్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. రెండు నెలల్లో ఉమ్మడి సర్వీస్ రూల్స్ సాధించి మండల విద్యాధికారుల, జూనియర్ డైట్ లెక్చరర్లు, ఉప విద్యాధికారుల పోస్టులను ఉద్యోగోన్నతి ద్వారా ఇప్పిస్తామన్నారు. బదిలీ పొందిన ఎస్జీటీ ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని పాఠశాలలో స్కావెంజర్లను నియమించాలని కోరారు. 317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు బదిలీ చేయడానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. సమావేశంలో రాష్ట్ర జిల్లా బాధ్యులు, మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు

ఇంద్రవెల్లి, జూలై 13: 18 సంవత్సరాలు నిండని వారికి వాహనాలు ఇవ్వొద్దని ఏఎస్ఎస్ కాత్లే భీంరావ్ అన్నారు. శనివారం ఇంద్రవెల్లిలోని అమరవీరుల స్తూపం వద్ద అవగాహన సదస్స ఏర్పాటు చేసి ప్రభుత్వం అమలు చేసిన నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ చరణ్‌దాస్, ప్రకాశ్‌రెడ్డి, విజయ్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

మొహర్రం ఉత్సవాలు ప్రారంభం

బోథ్, జూలై 13 : కౌర(బీ) గ్రామంలో కుల, మతాలకతీతంగా నిర్వహించే మొహర్రం ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ నెల 25వ తేదీ వరకు ఉత్సవాలు కొనసాగుతాయి. శుక్రవారం బచ్చవళి, దిన్‌పాంజ, కర్బల సవారీలు ఏర్పాటు చేశారు. శనివారం మరో ఐదు సవారీలను నిలబెట్టారు. ఆదివారం నుంచి మంగళవారం వరకు రాత్రి సమయంలో సవారీలను ఊరేగిస్తారు. బుధవారం మళిద తయారు చేస్తారు. గురువారం ఉదయం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు నిర్వహించే ఉత్సవాల్లో గ్రామస్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

దళితులపై జరిగిన దాడిని ఖండిస్తున్నాం

ఎదులాపురం,జూలై 13 : ఆదిలాబాద్‌లోని బంగారిగూడలో దళిత వర్గానికి చెందిన కుటుంబంపై ఈ నెల 10వ తేదీన దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలని అంబేద్కర్ సంఘాల ఐక్య పోరాట సమితి సభ్యుడు అల్లూరి భూమన్న డిమాండ్ చేశారు. శనివారం డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపిస్తామని హామీ ఇచ్చారు. లేని పక్షంలో ఆందోళ కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. కలిసిన వారిలో సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లంటి నవీన్, నాయకులు ఈర్ల దయాకర్, సందీప్, బాలాజీ, నాందేవ్‌కాంబ్లే , అర్థ దేవీదాస్, పెంటపర్తి ఊశన్న, సూర్యవర ప్రసాద్, సత్యనారాయణ, బాధితులు మోరె సూర్యకాంత్, కుటుంబ సభ్యులు ఉన్నారు.

డీఎస్పీ జీవన్ రెడ్డిని కలిసి వినతిపత్రం ఇస్తున్న సమితి సభ్యులు

ఆకుర్లలో ఉచిత వైద్య శిబిరం

జైనథ్, జూలై 13 : ఆకుర్ల గ్రామంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 150 మందికి పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ శిబిరంలో ఆశకార్యకర్త రేఖ, గ్రామస్తులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియమాలు పాటించాలి

వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

కుంటాల, జూలై 13: ప్రతి వాహనదారుడు వ్యాలిడ్ పత్రాలను కలిగి ఉండాలని భైంసా రూరల్ సీఐ నైలు సూచించారు. మండలంలోని కల్లూరు జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేశారు. నంబర్ ప్లేటు లేని పలు వాహనాలు సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ రజనీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

వేర్వేరు చోట్ల చికిత్స పొందుతూ ఇద్దరు మృతి

తుప్ప నరేశ్(ఫైల్)

కడెం, జూలై 13 : అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వ్యక్తి పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మండలంలోని పెద్ద బెల్లాల్‌లో చోటు చేసుకుంది. ఎస్ఐ కృష్ణాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం.. పెద్ద బెల్లాల్ గ్రామానికి చెందిన తుప్ప నరేశ్ (39) కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. దవాఖానలో చూపించిన ఆరోగ్యం బాగు పడకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై శుక్రవారం సాయంత్రం గుర్తు తెలియని పురుగుల మందు తాగాడు. వెంటనే నిర్మల్ ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ శనివారం ఉదయం 3.30 గంటల సమయంలో మృతి చెందాడు. మృతుడి భార్య రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

పాక్‌పట్లలో యువకుడు..

సోన్, జూలై 13: సోన్ మండలం పాక్‌పట్ల గ్రామంలోని పాలేరుగా పని చేస్తున్న పూజారి గంగయ్య (27) మృతి చెందినట్లు ఏఎస్ఐ భూమేశ్వర్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. గంగయ్య 8 సంవత్సరాల క్రితం బోథ్ మండలం కరత్వాడ గ్రామం నుంచి పాక్‌పట్ల గ్రామంలో పాలేరుగా పని చేస్తూ తన భార్య, కుమారుడితో జీవనం సాగిస్తున్నారు. కొద్ది రోజుల నుంచి తన భార్యకు ఆరోగ్యం బాగలేక తల్లిగారి ఇంటి వద్ద ఉంటుంది. అయితే తాను వెళ్లి రమ్మని పిలిచినా రాకపోవడంతో మనస్థాపం చెందాడు. దీంతో ఈ నెల 11న పురుగుల మందు తాగాడు. గమనించిన చుట్టుపక్కల వారు వెంటనే గంగయ్యను నిర్మల్‌లోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. భార్య రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గంజాయి పట్టివేత

బజార్‌హత్నూర్, జూలై 13: బజార్‌హత్నూర్‌లో అపరిచిత వ్యక్తి నుంచి శనివారం గుట్టు చప్పుడుగా పోలీసులు గంజాయి స్వాధీనం చేస్తుకున్నట్లు స్థానికులు తెలిపారు. వివరాలకు వెళ్లితే.. బజార్‌హత్నూర్‌లోని ఓ అపరిచిత వ్యక్తి నుంచి గంజాయిని పోలీసులు స్వాధీన పరుచుకున్నట్లు సమాచారం. ఇదే విషయంపై బోథ్ సీఐ రమేశ్‌ను వివరణ కోరగా కేవలం 10గ్రాముల గంజాయి మాత్రమే దొరికిందని పూర్తిస్థాయిలో విచారణ చేపట్టిన తర్వాత వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

పిడుగుపాటుకు 12 మేకలు మృతి

తాంసి, జూలై 13 : మండలకేంద్రంలో పిడుగుపాటుకు 12 మేకలు మృతి చెందాయి. వివరాల ప్రకారం.. శనివారం మండల కేంద్రంలోని రాగి కిస్తుకు చెందిన పది మేకలు, పెద్దపెల్లి రాములుకు చెందిన రెండు మేకలు పిడుగుపాటుకు మృతి చెందాయి. ఎప్పటిలాగే తమ మేకలను మేపడానికి బోడగుట్ట సమీపానికి వెళ్లారు. శనివారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో భారీ వర్షం కురవడంతో పక్కనే ఉన్న చెట్టు కిందకు మేకల మందను నిలుచోబెట్టి వీళ్లు ఇద్దరు మరో చెట్టు కింద నిల్చున్నారు. ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో మేకల మంద ఉన్న చెట్టుపై పడడంతో 12 మేకలు మృత్యువాత పడ్డాయి. మరికొన్ని స్వల్ప గాయాలతో బయటపడ్డాయి. మృతి చెందిన మేకల విలువ దాదాపు రూ.లక్ష ఉంటుందని మేకల యజమానులు తెలిపారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నారు.

యువకుడి అదృశ్యం

ఎదులాపురం, జూలై 13 : పట్టణంలోని చిల్కూరి లక్ష్మీనగర్‌కు చెందిన నవీద్‌బేగ్(20) పీవోపీ పని చేస్తూ ఉండేవాడు. ఈ నెల 7వ తేదీన ఇంటి నుంచి వెళ్లి సాయత్రమైన తిరిగి రాలేదు. బంధువుల ఇంటికి, స్నేహితులను అడగడంతో ఆచూకీ దొరకలేదు. తండ్రి హైమద్‌బేగ్ ఫిర్యాదు మేరకు యువకుడు అదృశ్యమైనట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ సీఐ సీహెచ్ కరుణాకర్‌రావు తెలిపారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

ఎదులాపురం, జూలై 13 : అంగన్‌వాడీ టీచర్లకు రూ.2లక్షలు, ఆయాలకు రూ.లక్ష చెల్లించాలని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు దోనిపెల్లి వెంకటమ్మ తెలిపారు. అంగన్‌వాడీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న రిలే దీక్షలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగానే శనివారానికి ఏడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో 65 సంవత్సరాలు పూర్తయిన అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ 10వేల మంది ఉన్నారని తెలిపారు.

విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిళ్లు అందిస్తాం

తాంసి, జూలై 13: హైదరాబాద్‌కు చెందిన యాద శంకర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం స్టీల్ వాటర్ బాటిళ్లు అందజేస్తున్నట్లు టీయూ టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ తెలిపారు. శనివారం మండలంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్, ఉన్నత పాఠశాలలో చదివే పదో తరగతి విద్యార్థులకు బ్యాగు, ఇంగ్లిష్ డిక్షనరీ పంపిణీ సామగ్రిని ఎమ్మార్పీలో అందించారు. ఆయా పాఠశాలల్లో త్వరలోనే ఫౌండేషన్ ప్రతినిధులతో విద్యార్థులకు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎమ్మార్పీ సిబ్బంది శ్రీకాంత్ పాల్గొన్నారు.

రాథోడ్ రమేశ్ కుటుంబాన్ని పరామర్శించకపోవడం బాధాకరం

ఉట్నూర్, జూలై 13: మాజీ ఎంపీ, దివంగత నేత రాథోడ్ రమేశ్ కుటుంబాన్ని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పరామర్శించకపోవడం బాధాకరమని లంబాడీ జేఏసీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్, నాయకులు నేతావత్ రాందాస్, సురేశ్, దేవీదాస్, గణేశ్, భీంరావ్, సంతోష్, రాం, రాంజీ, రమేశ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతుభరోసా కార్యక్రమంలో భాగంగా ఉట్నూర్‌కు వచ్చిన ఆయన రాథోడ్ రమేశ్ తెర్పి కార్యక్రమంలో కనీసం కుటుంబాన్ని పరామర్శించి ఉండాలన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జడ్పీచైర్మన్, ఎమ్మెల్యే, ఎంపీ హోదాలో పని చేసిన ఆయనకు కనీస గౌరవం ఇవ్వలేదని గిరిజనులు ఆవేదన చెందుతున్నారన్నారు. ఇది ముమ్మాటికి లంబాడాలను అగౌరవ పర్